# Sri Padmavathi Women's Degree & PG College, TTD, Tirupati

## Placement Drive

Placement drive conducted on 21-11-2024 in collaboration with Sattva for the Sutherland placement drive. Total 191 students registered for the placement form all the streams in the college. 117 Students are shortlisted in the Written Exam and HR round Conducted by the team of Sattva. The placement is for the position **Associate Executive and Technical Support Specialist**




## క్యాంపస్ డ్రైవ్ లో 117 మందికి ఉద్యోగాలు

తిరుపతి విద్య నవంబర్21,ప్రభాతవార్త:

పద్మావతి మహిళా డిగ్రీ,పీజీ కళాశాల ఆధ్వర్యంలో గురువారం అసోసియేట్ ఎగ్జిక్యూటివ్ అండ్ టెక్నికల్ సపోర్ట్ స్పెషలిస్ట్ ఉద్యోగాల కోసం జరిగిన క్యాంపస్ డ్రైవ్లో 117 మంది విద్యార్థినలు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ టి నారాయణమ్మ తెలిపారు.కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు సత్వా ఇన్ఫోటెక్,సదర్లాండ్ సంస్థలు నియామక ప్రక్రియను చేపట్టారని తెలియజేశారు. ఈ క్యాంపస్ డ్రైవ్ లో 190 మంది విద్యార్థినిలు పాల్గొనగా 117 మంది విద్యార్థినిలు ఉద్యోగాలకు ఎంపికకావడం గర్వాకారణమన్నారు.ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్,ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ,డాక్టర్ జె రాధాకృష్ణ,డాక్టర్ కె.శ్రీలక్ష్మి,అధ్యాపకులు అభినందించారు.

www.andhrajyothy.com

## క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 117 మంది ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు) నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): పద్మావతి డిగ్రీ-పీజీ కాలేజీలో తిరుపతికి చెందిన సత్వా ఇన్ఫోటెక్‌లో అసోసియేట్ ఎగ్జిక్యూటివ్, టెక్నికల్ స్పెషలిస్ట్ ఉద్యోగాలకు గురువారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. 190 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరి ప్రతిభను పరిశీలించిన కంపెనీ నిపుణులు 117 మందిని ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ నారాయణమ్మ, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ పద్మజ తెలిపారు. ఎంపికైన ఒక్కో విద్యార్థికి ఏడాదికి రూ.2.5 నుంచి రూ.3 లక్షల వరకు వార్షిక వేతనం ఉంటుందని వెల్లడించారు.

సాక్షి

## 117 మంది విద్యార్థినులకు ఉద్యోగాలు



**తిరుపతి సిటీ:** పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో గురువారం అసోసియేట్ ఎగ్జిక్యూటివ్ అండ్ టెక్నికల్ సపోర్ట్ స్పెషలిస్ట్ ఉద్యోగాల కోసం జరిగిన క్యాంపస్ డ్రైవ్‌లో 117 మంది విద్యార్థినులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ తెలిపారు. కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు సత్వా ఇన్ఫోటెక్, సదర్లాండ్ సంస్థలు నియామక ప్రక్రియను చేపట్టారని తెలియజేశారు. ఈ క్యాంపస్ డ్రైవ్‌లో 190 మంది విద్యార్థినులు పాల్గొనగా 117 మంది ఉద్యోగాలకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు.

సూర్య
www.suryaa.com

22 Nov 2024 - Page 2

## క్యాంపస్ ఇంటర్వ్యూలో 117 మంది విద్యార్థులు ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాలలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు 117 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణమ్మ తెలిపారు. కళాశాలలోని తృతీయ సంవత్సరం విద్యార్థినులకు గురువారం సత్వా ఇన్ఫోటెక్ అసోసియేట్ ఎగ్జిక్యూటివ్ అండ్ టెక్నికల్ సపోర్ట్ స్పెషలిస్ట్ ఉద్యోగాలకు క్యాంపస్ డ్రైవ్ ను నిర్వహించి నియామక ప్రక్రియ చేపట్టారు. ఈ క్యాంపస్ డ్రైవ్‌లో 190మంది విద్యార్థినిలు పాల్గొనగా 117 మంది విద్యార్థినిలు ఎంపికయ్యారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ టి.నారాయణమ్మ అభివృద్ధిస్తూ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులను ఆకాంక్షించారు. కళాశాల ప్లేస్మెంట్ సెల్ ఆఫీసర్ డాక్టర్ కె.పి పద్మజ, సదర్లాండ్ సంస్థ, సత్వా ఇన్ఫోటెక్ సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ సెల్ సభ్యులు డాక్టర్ జె రాధాకృష్ణ, డాక్టర్ కె శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

● **ప్రాంగణ ఎంపికల్లో 117మందికి ఉద్యోగాలు..**

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో గురువారం జరిగిన ప్రాంగణ ఎంపికల్లో అసోసియేట్ ఎగ్జిక్యూటివ్ అండ్ టెక్నికల్ సపోర్ట్ స్పెషలిస్ట్ ఉద్యోగాలను 117 మంది విద్యార్థినులు సాధించినట్లు ప్రిన్సిపల్ నారాయణమ్మ తెలిపారు. సత్వా ఇన్ఫోటెక్ సంస్థ డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థినులకు నిర్వహించిన ఎంపికల్లో 190 మంది పాల్గొన్నారన్నారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారిణి పద్మజ, ప్లేస్‌మెంట్ సెల్ సభ్యులు రాధాకృష్ణ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.